**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేది : 19 నవంబర్, 2021.**

**ప్రచురణార్థం/ ప్రసారార్థం :**

## వరద బాధితులను ఆదుకోవాలి

రాష్ట్రంలో అకస్మాత్తుగా వచ్చిన వరద ప్రవాహాలతో చిత్తూరు, కడప, అనంతపురం, నెల్లూరు జిల్లాలు జలమయమయ్యాయి. యాత్ర స్థలి తిరుపతి భీభత్స నగరంగా మారిపోయింది. వివిధ జిల్లాల్లో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. పంటపొలాలు నష్టపోయారు. ఇల్లు కుప్పకూలిపోయాయి. వందలాది పశువులు మృతిచెందాయి. నిరుపేదలు రోడ్డున పడ్డారు. ఇటువంటి దుస్థితిలో ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ప్రజలను అన్ని విధాలా ఆదుకోవడానికి సహాయ చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి డిమాండ్‌చేస్తున్నది.

నిలువనీడ కోల్పోయిన పేదలు తలదాచుకునేందుకు సహాయ శిబిరాలు అందుబాటులోకి తీసుకురావాలి. భోజనం, మంచినీరు ఏర్పాటు చేయాలి. పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి. నీరు నిలబడిన అన్ని ఇళ్లకు ఆహార వస్తువులు, సామాగ్రి నష్టపరిహారం క్రింద కనీసం రు. 5,000లు సహాయంగా ప్రకటించాలి. ఇల్లు కోల్పోయిన వారికి ఇంటి నిర్మాణాలు చేయించాలి. మరణించిన కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించాలి. మునిగిన పంటలకు నష్టపరిహారం, తిరిగి పంటలు వేసుకోవడానికి విత్తనాలు, నగదు తదితర సహాయం అందించాలి.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి